TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 30 బుధవారం, ఫిబ్రవరి 25, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో

## నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని



ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు.'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలు లో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు.' రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు



**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపో యారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు.కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేశాడు : డీజీపీ1978లో జగిత్యాల జైత్రయాత్రతో తిరుపతి ఆకర్షితుడయ్యాడు1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో తిరుపతి చేరాడు : డీజీపీ1984లో గణపతి సూచనలతో మల్లా రాజిరెడ్డి, తిరుపతి దండకారణ్యానికి వెళ్లారు : డీజీపీమహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారు : ఉ తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడు : డీజీపీ2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా దేవ్‌జీ పదోన్నతి పొందాడు : డీజీపీమావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా దేవ్‌జీ నియమితుడయ్యాడు2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ బాధ్యతలు చేపట్టాడువేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారుపొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారు
మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారుమల్లా రాజిరెడ్డి స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మం. శాస్త్రపల్లి గ్రామంమల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యం : డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారు : డీజీపీఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారుమల్లా రాజిరెడ్డి.. 1974లో ఆర్ఎస్‌యూలో చేరారు : డీజీపీకిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల మల్లా రాజిరెడ్డి ఆకర్షితుడయ్యారు : డీజీపీ 1980లో ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు : డీజీపీ

## రూ.12,236 కోట్లతో రైల్, మెట్రో, ఎయిర్ పోర్ట్

# ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



**న్యూఢిల్లీ:** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నూతన పీఎంఓ బిల్డింగ్ సేవా తీర్థ్‌లో మంగళవారంనాడు మంత్రివర్గం సమావేశమైంది. కేరళ పేరు మార్పుతో సహా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశానంతరం ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు.కేరళ పేరును కేరళంగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, పేరు మార్పు బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తరువాత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని చెప్పారు.మరిన్ని కీలక నిర్ణయాల.రూ. 12,236 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాలు, విధానపరమైన నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో రైల్వేలు, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల కల్పన వంటివి ఉన్నాయి. విద్యుత్ రంగం సంస్కరణలపై కూడా విధానపరమైన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల రూ. 5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా-జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ. 2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్-కియుల్ మధ్య 3,4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ. 1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా-చాందిల్ మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ. 1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది.

# దేశవ్యాప్తంగా

## బాలికలకు ఉచితంగా HPV వ్యాక్సినేషన్




**న్యూ ఢిల్లీ :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌టీకాను దేశవ్యాప్తంగా అందించేందుకు నిర్ణయించింది. జాతీయ టీకా కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయస్సున్న బాలికలకు హెచ్?పీవీ టీకా అందించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ భారీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది బాలికల ప్రాణాలను కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రహిత భారతాన్ని నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా

# చర్చించే దమ్ము సీఎంకు ఉందా




**వరంగల్, ఫిబ్రవరి 24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. (మంగళవారం) వరంగల్‌లో నిర్మాణం లో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము విజిట్ చేసిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు.గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు.

# దోమల ఫాగింగ్‌లో భారీ స్కాం


## పంపకాల్లో తేడా రావడంతో




**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** జీహెచ్ఎంసీ పరిధిలో దోమల ఫాగింగ్ వ్యవహారంలో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. ఫాగింగ్ చేసే సిబ్బంది మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో స్కాం బయటపడింది. ప్రతి ఏటా దోమల నియంత్రణకు ప్రభుత్వం రూ. 32 కోట్లు ఖర్చు చేస్తోంది. బల్దియా ఉన్నతాధికారులు దోమల ఫాగింగ్ కోసం మల్కాజిగిరి సర్కిల్‌కి రోజూ 84 లీటర్ల డీజిల్ కేటాయించారు. 84 లీటర్లలో కేవలం 24 లీటర్ల డీజిల్‌తో దోమల ఫాగింగ్ చేసి.. మిగతా డీజిల్ పక్కదారి పట్టించారు ఎంటమాలజీ సిబ్బంది. పెట్రోల్ బంక్‌కి లీటర్ డీజిల్‌కి పది రూపాయల కమీషన్ ఇచ్చి.. మిగతా డబ్బులు తీసుకున్నారు.ఫాగింగ్ చేసే సిబ్బందికి ప్రతి నెలా 5 వేల రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు సూపర్ వైజర్, ఏఈ, ఎస్ఈ పంచుకున్నారు. సూపర్ వైజర్ ఫాగింగ్ సిబ్బందికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపారు. విషయం బయటకి తెలియడంతో ఉన్నతాధికారులు సూపర్ వైజర్‌ను తీసేశారు. పంపకాల్లో తేడా వచ్చి విషయం బయట పెట్టిన ఫాగింగ్ చేసే వర్కర్‌ను.. ఇతర సిబ్బంది, ఎంటమాలజీ అధికారులు బెదిరించారు.ఎంటమాలజీలో డీజిల్ పక్కదారి పడుతోందని తెలియడంతో.. అధికారులు గత మూడు నెలల నుంచి డీజిల్‌లో మెలాథిన్ కెమికల్‌ను కలిపి ఇస్తున్నారు. ఇప్పుడు డీజిల్ అమ్ముకునే ఛాన్స్ లేకపోవడంతో ఫాగింగ్ చేయకుండా పని తప్పించుకోవడానికి మెలాథిన్ కెమికల్ కలిపిన డీజిల్‌ను సిబ్బంది డ్రైనేజీలో పారబోస్తున్నారు. ఏటా రూ. 32 కోట్లు ఖర్చు చేస్తున్నా.. నిధులు భారీగా పక్కదారి పడుతుండటంతో నగరవాసులకు దోమల బెడద తప్పటం లేదు.

# తిరుమల లడ్డూ వివాదం

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు!



**అమరావతి :** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యి కల్తీ జరిగిందనే అంశంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా అనేక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా కల్తీ నెయ్యి సరఫరా వెనుక ఒక పెద్ద 'సిండికేట్' పనిచేసిందని, సుమారు 59.71 లక్షల కేజీల నెయ్యిని కల్తీ చేసి, దాదాపు 234.51 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకున్నారని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు.ఈ కల్తీ వ్యవహారంలో కేవలం నాణ్యత లోపించడమే కాకుండా, ప్రమాదకరమైన రసాయనాలను వాడటం అత్యంత ఆందోళనకరమని సీఎం పేర్కొన్నారు. తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేస్తున్నారంటేనే దాని వెనుక ఏదో కుట్ర లేదా అవినీతి ఉంటుందని గ్రహించాలని ఆయన అన్నారు. ఇంత జరుగుతున్నా గత పాలకులు తప్పును ఒప్పుకోకుండా బుకాయిస్తున్నారని, గతంలో పనిచేసిన ఇద్దరు టీటీడీ ఛైర్మన్లే కల్తీ జరిగిన మాట వాస్తవమేనని అంగీకరించారని చంద్రబాబు గుర్తుచేశారు.గత ప్రభుత్వం కేవలం ప్రసాదం విషయంలోనే కాకుండా, తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా అనేక చర్యలకు పాల్పడిందని సీఎం విమర్శించారు. ఆర్టీసీ బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం చేయడం నుంచి, రామతీర్థంలో విగ్రహాల ధ్వంసం వరకు అన్నిటినీ ఆయన ప్రస్తావించారు. తప్పు చేసిన వారు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, ఎదురు దాడి చేయడం సరికాదని మండిపడ్డారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు

# ఏపీ క్యాబినెట్ కీలక భేటీ

## 55 అజెండా అంశాలపై చర్చ!



**అమరావతి :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో అత్యంత కీలకంగా ప్రారంభమైంది. రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిశగా దాదాపు 55 అంశాలతో కూడిన భారీ అజెండాపై ఈ భేటీలో సుదీర్ఘ చర్చ జరగనుంది. నిజానికి మొదట 36 అంశాలే అనుకున్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మరికొన్ని కీలక అంశాలను అదనంగా చేర్చారు. ప్రధానంగా కొత్త పరిశ్రమలు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కనిపిస్తోంది.రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఇటీవల 'పెట్టుబడుల ప్రోత్సాహక మండలి' తీసుకున్న నిర్ణయాలకు ఈ సమావేశంలో అధికారికంగా పచ్చజెండా ఊపనున్నారు. ముఖ్యంగా విశాఖపట్నంలో సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులపై కూడా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోనున్నారు.పరిపాలనలో వేగం పెంచేందుకు ప్రభుత్వం మరో కీలక అడుగు వేయబోతోంది. ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు 'సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్' పేరుతో కొత్త మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కేవలం పాత పథకాలే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త విధానాలను రూపొందించడమే ఈ కేబినెట్ భేటీ ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# అస్మిత ఖే లో ఇండియా రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ సిటీ లీగ్ పోటీలు,

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట.జిల్లా** మక్తల్ నియోజకవర్గం.అస్మిత ఖే లో ఇండియా రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైకిలింగ్.సిటీ లీగ్ పోటీలు, సౌత్ జోన్ ఖే లో ఇండియా సైకిలింగ్ కోఆర్డినేటర్, ఇండియా సైకిలింగ్ కోచ్ లు డాక్టర్ మాక్స్వెల్, ఎం కె. పాషా ఆధ్వర్యంలో మార్చి 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో, కిడ్స్ కు 3 కిలోమీటర్లు, బాలికలకు 5 కిలోమీటర్లు, మహిళలకు 10 కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాన్ సింగ్, బి.గోపాలం తెలిపారు.8 సంవత్సరముల నుండి 11 సంవత్సరముల మధ్య కిడ్స్ కు, అలాగే 14, 16, 18 సంవత్సరాలలోపు బాలికలకు, 18 సంవత్సరాలు పైబడిన మహిళలకు పోటీలు ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని సైకిలింగ్ క్రీడలలో ఆసక్తిగల బాలికలు, మహిళలు తమ పేర్లను ఈ నెల 27 లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే మార్చి 1న హైదరాబాదులో జరుగు సైకిల్ పోటీలకు తీసుకపోగలమని, సొంత సైకిల్, హెల్మెట్, షూస్ ధరించి పాల్గొనాలని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి ఖే లో ఇండియా సైకిల్ పోటీలలో పాల్గొని, వారు పొందిన సర్టిఫికెట్స్ చాలా విలువైనవి అని బి. గోపాలం తెలిపారు.మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

# తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు డైరెక్టరేట్ హోదా -- చారిత్రాత్మక నిర్ణయం: టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 24:**



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను "డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్"గా అప్‌గ్రేడ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీ బి. రవి ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన దీన్ని ఆరోగ్య శాఖలో చారిత్రాత్మక మార్పుగా అభివర్ణించారు.ప్రభుత్వ విభాగంగా పూర్తి స్థాయి గుర్తింపుఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ, ఇప్పటివరకు స్వయం ప్రతిపత్తి సంస్థగా కొనసాగిన పీవీవీపీ ఇకపై పూర్తి స్థాయి ప్రభుత్వ విభాగంగా మారడం వల్ల రాష్ట్ర ఆరోగ్య రంగంలో గణనీయమైన పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 184 ఆసుపత్రులు --- కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు --- మరింత బలోపేతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు బోధనాసుపత్రుల మధ్య వారధిగా పనిచేసే ఈ ఆసుపత్రులు ఇకపై మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నద్ధమవుతాయని తెలిపారు.సమస్యలకు చెక్ -- టీఎన్జీఓల పోరాట ఫలితంస్వయం ప్రతిపత్తి వ్యవస్థ కారణంగా గతంలో బడ్జెట్ విడుదల, జీతాల చెల్లింపులు, ఉద్యోగ ప్రయోజనాల అమలులో తీవ్ర జాప్యాలు ఎదురయ్యాయని రవి ప్రకాష్ గుర్తు చేశారు.

"ఈ సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవో సుదీర్ఘకాలంగా నిరంతరం పోరాటం చేసింది. ఆ పోరాట ఫలితమే నేడు డైరెక్టరేట్ హోదా సాధ్యం కావడం" అని స్పష్టం చేశారు.

టీజేఏసీ భాగస్వామ్య సంఘాల సమిష్టి కృషి వల్ల ఉద్యోగులకు క్యాష్‌లెస్ ఈహెచ్ఎస్ సదుపాయం, 010 ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.భవిష్యత్తు లక్ష్యం -- పీఆర్సీ సాధనఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరుతూ, భవిష్యత్తులో పీఆర్సీ లాభాలు పూర్తిస్థాయిలో అందేలా తమ సంఘం పోరాటం కొనసాగుతుందని రవి ప్రకాష్ తెలిపారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆరోగ్య రంగంలో నాణ్యమైన సేవలకు దారితీసే ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా సానుకూల ప్రభావం చూపనుందని ఉద్యోగ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

# క్రీడాపోటీలలో పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ విజయవాడ న్యూస్:ఫిబ్రవరి.25**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీల కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. విజయ వాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సహచర ఎమ్మెల్యే లు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళ వారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రం సభ్యులు వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం,పరస్పర స్నేహబంధాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అని వెల్లడించారు.

# ఎమ్మార్పీఎస్ తిరువూరు మండల,టౌన్ కన్వీనర్లుగా బాలమర్తి సురేష్ మాదిగ,సింగపోగు రాంబాబు మాదిల నియామకం



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.25** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ తిరువూరు మండల,టౌన్ కన్వీనర్లుగా మండలంలోని లక్ష్మీపురం,తగెళ్ళబీడు గ్రామాలకు చెందిన బాలమర్తి సురేష్ మాదిగ, సింగపోగు రాంబాబు మాదిగలను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మారబత్తుల గోపాల్ మాదిగ తెలిపారుది.23/02/2026-న లక్ష్మీపురం గ్రామంలో జరిగిన సమావేశంలో వారిరువురికి నియామక పత్రం అందజేసినట్లు గోపాల్ తెలిపారు.ఇరువురు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఉత్సాహంగా పనిచేసి మాదిగల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని గోపాల్ కోరారు. ఈ సందర్భంగా బాలమర్తి సురేష్ మాదిగ,సింగపోగు రాంబాబు మాదిగలు మాట్లాడుతూ మమ్ములను విశ్వసించి మండల, టౌన్ కన్వీనర్లుగా నియామకానికి తోడ్పాటునందించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుల అందరికీ , ప్రత్యేకంగా మా జిల్లా అధ్యక్షులు గోపాల్ మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మీ ఆలోచనే మీకు పెట్టుబడి

**- గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి.**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 24, మన మహతి న్యూస్ :**
ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు.ఆరెంజ్



ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు.దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తీ ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని, నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ (చీరుజూ) వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహ ణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు.ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

# అత్యవసర 108 అంబులెన్సులు ఆకస్మిక తనిఖీలు

**- జిల్లా మండలాల అంబులెన్స్లను తనిఖీ చేసిన ఈఎంఆర్ఐ సంస్థ ఆడిట్ అధికారి కిషోర్**


**మన మహతిని ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
అత్యవసర సమయంలో వేగంగా స్పందించాలి- జిల్లా మేనేజర్ సునీల్ కుమార్నారాయణపేటజిల్లాలోని నారాయణపేట దామరగిద్ద కృష్ణ,వివిధమండలాలప్రాంతాల్లో 108 అంబులెన్స్‌ల పనితీరు, అత్యవసర వైద్య పరికరాలు, సిబ్బంది అప్రమత్తతను పరిశీలించడానికి ప్రోగ్రామ్ మేనేజర్లు, జిల్లా కోఆర్డినేటర్లుడ సంస్థ ఆడిట్ అధికారి కిషోర్ ఆకస్మిక తనిఖీలు సర్ప్రైస్ ఇన్స్పెక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో ఆక్సిజన్ సిలిండర్లు, మందుల లభ్యత, అంబులెన్స్ కండిషన్, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేస్తున్నారు. తనిఖీలలోప్రధానాంశాలు: మండలాలలో ఉండేఅంబులెన్స్ వాహనాలపనితీరు:



అంబులెన్స్‌ల కండిషన్ మరియు వాటి సన్నద్ధతనుపరిశీ లించడం, అంబులెన్స్ లో ఉండే వైద్య పరికరాలు: ఆక్సిజన్ సిలిండర్లు, డీఫిబ్రిలేటర్, ప్రథమ చికిత్స కిట్లు మందులు మరియు, ఇతర పరికరాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయడం.సిబ్బంది అప్రమ త్తత: అత్యవసర సమయాల్లో సిబ్బంది వేగంగా స్పందిస్తున్నారా లేదా అని తనిఖీ చేస్తారు. అంబులెన్స్ లో నిత్యంరికార్డుల నిర్వహణ: అంబులెన్స్లా. ఉద్యోగులకు సూచనలు: అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించి, ప్రాణాలను రక్షించడానికిసిద్ధంగా ఉండాలనిసిబ్బందికి సలహాలుసూచనలు చేశారు

# నందిత నాగార్జున చౌహాన్ వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సునీల్, లావుడియా రవి నాయక్, వీ ఎన్ నాయక్, పల్లవిరాజు నాయక్





**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 24 న్యూస్**



హనుమకొండ జిల్లా భీమారం జగతి గార్డెన్ లో ఈరోజు కొర్ర భారతీ ధరమ్ సింగ్, కుమారుడు నాగార్జున శాంతా శంకర్, కుమార్తె నందిన నాగార్జున,నూతన వధూవరులను మ్యారేజి రిసెప్షన్ లో శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన కార్పొరేటర్ సునీల్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, రాహుల్ అఖిల, గౌతమి రామ్ లాల్, పల్లవి రాజు నాయక్, యముని నారాయణ సింగ్, భారతి ల లావుడియా వనిత గోవర్ధన్, విజయ హేమ నాయక్, కళ్యాణ్, శ్రవణ్ కుమార్, శ్రీవిద్య, జీవన శ్రీ, శ్రీకాంత్, భారతి చంద్రశేఖర్, బినిత పర్తి, సుజాత గులాబ్ సింగ్, లత వెంకటేష్, వనిత రవినాథ్, విమల జట్ మాల్, విజయ మధు, బద్రి లచ్చిరాం, ప్రమీల రాంసింగ్, మమత రాజన్న, రేణుక రాజన్న, మౌనిక రమేష్, రాధిక రాజు నాయక్, విజయ, రేణుక లక్ష్మణ్ నాయక్, జవహర్లాల్, గణపతి సరిత, లావణ్య చరణ్ సింగ్, శిరీష రాందాస్, దీపిక రాజేష్, రాధిక బాలు, శశికాంత్, విజయ, శంకర్, ప్రసాద్, బిందు, పృథ్వీ, సురేష్, ధన్ రాజ్ నాథ్, ధరణి, సుమ శ్రీ, మూడు రమేష్, రామన్న నాయక్, రవీందర్, కుమార్,బంధుమిత్రులు రాజకీయ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు గవర్నమెంట్ ఉద్యోగస్తులు మొదలైన వారు జగతి గార్డెన్ మ్యారేజ్ రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు బంధుమిత్రులు

# సీఎం కప్ పోటీలు విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**పోటీల సక్సెస్ లో మంత్రి వాకిటి శ్రీహరి పాత్ర ఎనలేనిది**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం. 16 వవార్డు పరిధిలో పోటీలు నిర్వహించడం చాలా ఆనందాన్నిస్తోంది

16వ వార్డు కౌన్సిలర్ అల్మూరి పావనిమక్తల్ పట్టణంలోని మినీ స్టేడియం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతం కావడంపై స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని ధన్యవాదాలు తెలిపారు. పోటీలకు వేదిక ఆయన మినీ స్టేడియం 16 వ వార్డు పరిధిలో వస్తుందని, తన వార్డు పరిధిలో రాష్ట్రస్థాయి పోటీలను ఘనంగా నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు పోటీల విజయవంతానికి కృషి చేసిన జిల్లా క్రీడల అధికారి ,పీఈటీలు, కోచులు, సహాయక సిబ్బంది, అన్ని శాఖల ప్రభుత్వాధికారులు, స్థానిక నాయకులు, 33 జిల్లాల నుంచి వచ్చిన 1500 మంది పైగా క్రీడాకారులకు సరైన వసతి,



ఆతిథ్యం కల్పించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు, పోటీలను మీడియా మాధ్యమాలలో ప్రసారం చేసి అందరికీ చేరువ చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నూతన క్రీడా పాలసీ తీసుకురావడమే కాకుండా క్రీడలకు పెద్దపీట వేసి, గ్రామీణ స్థాయి నుంచి నాణ్యమైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడమే భాగంగా సీఎం కప్ పోటీలు నిర్వహించారని, ఈ పోటీల నుంచి భవిష్యత్తులో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా క్రీడలకు పెద్దపీట వేస్తున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఇకపై ప్రతి ఏడాది మక్తల్ లో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేలా మంత్రి వాకిటి శ్రీహరి నిర్ణయం తీసుకోవడం ఈ ప్రాంత వాసులకు మరింత ఆనందాన్ని కలిగిస్తుందని, దీంతోపాటు మక్తల్ ప్రాంతం క్రీడా పరంగా, వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా మరింత అభివృద్ధి చెందేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు. సీఎం కప్ పోటీల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నట్లు 16వ.వార్డు కౌన్సిలర్ అల్మూరి పావని తెలిపారు. భవిష్యత్తులో సైతం ఇదే తరహా లో క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఇట్లుఆలుకూరి పావని కౌన్సిలర్16 వ. వార్డ్ మక్తల్

# అధ్వానంగా మారిన రహదారులు నరక ప్రా యాణంగా ప్రయాణం.




**మన మహతి న్యూస్ ప్రతినిధి.జిల్లా,**
మండల అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి పాలకులకు ప్రజల బాధలు విన్నపం. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పరిధిలోని.కాట్రపల్లి రాయికోడ్ నర్వ గ్రామాలకు వెళ్లే మెయిన్ రహదారి దయనీయ స్థితిలో ఉంది.మక్తల్ నుండి ఈ మూడు గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది.ఆ రహదారి స్థితి గురించి చెప్పాలంటే మాటలు సరిపోవు... చూపించాలంటే కళ్ళు సరిపోవు... బాధ చెప్పాలంటే గుండె తట్టుకోదు. 10 నుండి 15 కోట్ల నిధులు శాంక్షన్ అయ్యాయన్న వార్త నిజమా?
ప్రజల్లో వినిపిస్తున్న మాట ఏమిటంటే ఈ రహదారికి 10 నుండి 15 కోట్లు మంజూరు అయ్యాయని.అది నిజమైతే ఇప్పటివరకు పనులు ఎందుకు ప్రారంభం కాలేదు?
ఎవరి నిర్లక్ష్యం కారణం?అది అబద్ధమైతే వెంటనే స్పష్టత ఇవ్వాలి.కొత్తగా రహదారి మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభించాలి.ప్రాణాల మీద ప్రయాణం
రోగులు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే ప్రాణభయంతో వస్తున్నారు.గర్భిణీలు డెలివరీ కోసం వస్తే ప్రతి క్షణం ప్రమాదమే. మక్కల్ కి వచ్చి విద్యార్థులు చదువుకోడానికి నరకయాత్ర అనుభవిస్తున్నారు.ఇటుక బట్టీలు టిప్పర్లు జేసీబీలు రోజూ భారీ వాహనాలు తిరుగుతూ రహదారిని పూర్తిగా ధ్వంసం చేశాయి.ఇటుక బట్టీల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. అయితే ఆ ఆదాయంలో కొంతైనా రహదారి మరమ్మతులకు ఎందుకు వినియోగించరు?ఈ అరాచకాన్ని అధికారులు ఎందుకు చూడనట్లు వ్యవహరిస్తున్నారు?ఎవరి అండదండలతో ఈ నిర్లక్ష్యం కొనసాగుతోంది?
ఎన్నికలు సమీపిస్తున్నాయిఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి గ్రామాలకు వస్తారు.
అప్పుడు ఈ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే.
గతంలో మేము ఓటు వేసాం.పరిపాలించిన వారు ఎవ్వరూ మాకు మేలు చేయలేదు.ఇప్పుడు మళ్లీ వస్తే సరైన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.మా డిమాండ్తక్షణమే రహదారి నిధులపై స్పష్టత ఇవ్వాలివెంటనే మరమ్మతులు/కొత్త రహదారి పనులు ప్రారంభించాలి భారీ వాహనాల నియంత్రణపై చర్యలు తీసుకోవాలి ప్రజల ప్రాణాలు రాజకీయాల కంటే గొప్పవి.
రహదారి మా హక్కు -- భద్రత మా హక్కు.

# తిరువూరులో 9.వ రోజుకు చేరిన సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె




**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.25** తిరువూరులో 9.వ రోజుకు చేరిన సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె. జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని 2019. నుండి 2024.వరకు పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేయాలని ఉద్యోగుల డిమాండ్.చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 62.ఏళ్లకు పెంచాలని.ఉద్యోగులకు 5లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించలన్నారు.2019.న తర్వాత సహకార సంఘాల చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి.అనేక ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న డివిడెంట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసిన ఉద్యోగులు.

# అగ్రకులోన్మాదంతో చాకలి కుటుంబం పై దాడి చేసిన రెడ్డిలను వెంటనే కఠినంగా శిక్షించాలి

**- కులోన్మాద దాడిలో పసిపాపని కోల్పోయిన కుటుంబానికి కోటి రూ.ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్.నియోజకవర్గం.బహుజనులంతా అగ్రకుల మనువాద రాజకీయాలను తులనాడాలిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం.మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల18వ తారీఖున నాగర్ కర్నూల్ జిల్లా,కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో అగ్రకుల రెడ్డిలు కులన్మాదంతో బహుజన చాకలి కుటుంబంపై దాడి చేసి,2 నెలల పసిపాపను చంపేసిన దుర్మార్గ చర్యను తీవ్రంగా నిరసిస్తూ,ప్రాణాలు కోల్పోయిన పసి పాపకు నివాళు లర్పించడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ గుడిలో దేవుడి దర్శనానికి వెళ్తున్న బహుజన చాకలి కుటుంబాన్ని అడ్డుకొని,మీరు తక్కువ కులం వారనీ 100 రూపాయలు టిక్కెట్ తీసుకోని వెళ్లాలని అవమానించి,ఎదురు తిరిగిన ఆ చాకలి ఆడ బిడ్డల కుటుంబంపై బూతులు తిడుతూ అన్యాయంగా, అక్రమ ంగా దాడి చేసి కనికరం లేకుండా కులం అంటే తెలియనీ రెండు నెలల పసిపాపను చంపేసిన తుకారం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరి కొంతమంది దుర్మార్గులకు పోలీసులు,రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాస్తుండటాన్నీ ఖండిస్తున్నామన్నారు.అదే విధంగా



రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిన ఈ ఘటనకు బాధ్యులైన రెడ్డిలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్,బిఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, తీన్మార్ మల్లన్న,సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ద్వారా ఎంతోమంది డిమాండ్ చేస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని వెంటనే ఆ కులోన్మాద దుర్మార్గులను అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ గా కఠినంగా శిక్షించాలని, పసిపా పను కోల్పోయిన ఆ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషి యాను అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే ఈ ఆధునిక కాలంలో కులాలు ఎక్కడున్నాయనీ, అంటరాని తనం ఎక్కడుందని మాట్లాడే కుహనా మేధావులు కళ్ళు తెరవాల న్నారు.అదేవిధంగా ఎప్పుడూ హిందువులము బంధువులమని అని చెప్పే బిజెపి దాని అనుబంధ సంస్థలు మన వర్గాలపై,మన ఆడబిడ్డలపై అగ్రకులోన్మాదులు దాడులు చేసినపుడు వారి నోరు మూగబోతుందని,కాబట్టి వారి అగ్రకుల మనువాద రాజకీయాలను వ్యతిరేకించాలనీ పిలుపునిచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పృథ్వీరాజ్,బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, కే ఎన్ పి ఎస్. విజయ్ కుమార్, డిటిఎఫ్ పరందాములు, అంబేద్కర్ సంఘం సాంస్కృతిక కార్యదర్శి పరంజ్యోతి, ఆంజనేయులు,ఆర్టిఐ గొల్లపల్లి నారాయణ, బిఆర్ఎస్ నాయకులు బండారి ఆనంద్,పెరియర్ సంఘం అక్షయ్ కుమార్,ధర్మ సమాజ్ పార్టీ తిమ్మప్ప,రమేష్,పుడమి ఫౌండేషన్ రవికుమార్, బేగర్ శ్రీహరి,తల్వార్ నరేష్, సాయి, సందీప్,ప్రశాంత్,జగదీష్, సురేష్,రమేష్ పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన ప్రకృతి ప్రేమికులు



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌ను మంగళవారం ప్రకృతి ప్రేమికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మేయర్ గణేష్‌ను ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకులు, మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలు అందుకున్న గ్రీన్ గార్డెన్ వెహికిల్ సృష్టికర్త, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్, ప్రకృతి హరిదీక్ష గౌరవ సభ్యులు శనగ కళ్యాణ్ కుమార్, ప్రకృతి హరితదీక్షకురాలు చిన్నారి నైనిక రజువా కలిసి మొక్కలను అందచేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్‌కు ప్రకృతి హరితదీక్ష ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతిరోజు కనీసం ఒక్క మొక్కనైనా నాటడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టడం జరిగింధని, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు సైతం లభించాయని మొక్కల రాజశేఖర్ తెలిపారు. అనంతరం మేయర్ గణేష్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ కోసం హరిదీక్ష చేపట్టడం ఎంతో అభినందనీయమని, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. హరితదీక్షకురాలు నైనిక రజువాను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు. చిన్నతనం నుంచే మొక్కలు నాటడాన్ని అలవాటుగా చేసుకోవడం శుభపరిణామమని, నైనికను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్ రజువా, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా 'ఫుడ్ ఫెస్ట్-2025'

**- రుచుల విందు.. విద్యార్థుల విజ్ఞాన పసందు: రాంపల్లి క్యాంపస్‌లో సందడి**





**మన మహతి న్యూస్ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఫిబ్రవరి 24**రాంపల్లిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 'ఫుడ్ ఫెస్ట్' మంగళవారం అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా నిర్వహిం చబడింది. విద్యార్థుల్లోని సృజనాత్మకతను, వ్యాపార నిర్వహణ నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆహార మేళా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమక్ష ంలో కోలాహలంగా సాగింది.ముఖ్య అతిథి సందేశం:ఈ కార్యక్ర మానికి పాఠశాల చైర్మన్ రాజు సంఘాని ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మేళాను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కేవలం పుస్తక పఠనమే కాకుండా, ఇలాంటి సృజనాత్మక కార్యక్ర మాలు ఎంతో అవసరం. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడంలో ఫుడ్ ఫెస్ట్ వంటి వేదికలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు.సృజనాత్మకతకు అద్దం పట్టిన స్టాళ్లు:అకాడమిక్ డైరెక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వంటకాల్లో వారి ప్రతిభ స్పష్టంగా కనిపించిందన్నారు. జోనల్ మేనేజర్ సంపత్ రావు విద్యార్థుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వెల్లడించారు.
ఆరోగ్యకరమైన రుచులు – విశేష స్పందన:
పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ ఫెస్ట్‌లో విద్యార్థులు దాదాపు 200లకు పైగా రకాల ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించారని, వీటికి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ప్రతి తరగతి విద్యార్థులు తమ స్టాళ్లను థీమ్స్ వారీగా అత్యంత ఆకర్షణీయంగా అలంకరించి సందర్శకులను ఆకట్టుకున్నారు.ముగింపు వేడుక:కార్యక్రమం అంతటా విద్యార్థుల కేరింతలు, తల్లిదండ్రుల సహకారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా, వంటకాల రుచి, స్టాళ్ల అలంకరణ ఆధారంగా ఎంపిక చేసిన ఉత్తమ స్టాళ్లకు యాజమాన్యం బహుమతులు ప్రదానం చేసింది. ఈ వేడుకలో పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని దిగ్విజయం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ఒక మొక్కనైన నాటండి: లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో సుస్మితా



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండల కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిరోజూ మొక్కలు నాటుతున్న వండర్ కిడ్ విశ్వామిత్ర చౌహాన్, ఎంపీడీవో సుష్మిత తో కలిసి తైవాన్ మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాలని విశ్వా మిత్ర చౌహాన్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిఇఓ, సెక్రటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీఎం ట్రోఫీ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జట్టుకు బంగారు పతకం

**మన మహతి న్యూస్ పాల్వంచ** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఫిబ్రవరి 20 నుండి 23 వరకు నిర్వహించిన సీఎం ట్రోఫీ రాష్ట్ర ఛాంపియన్‌షిప్--2026 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో ఎంఎస్ఎస్ కిన్నెరసాని విద్యార్థులు ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా వై.రిషి వర్మ, బి.లోకేష్,కె.రాకేష్ వర్ధన్, జి. వినయ్ కుమార్ లు సమన్వయంతో ఆడుతూ తమ సత్తాచాటారు.గిరిజన విద్యార్థులను క్రీడా ల పట్ల ఆసక్తి కలిగించి, కృషి పట్టుదలతో గిరి పుత్రుల విజయం ప్రత్యేక చోరవ చూపుతున్న ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్, డిప్యూటీ డైరెక్టర్ అశోక్, స్పెషల్ ఆఫీసర్ మధుకర్, ఎటిడిఓ చంద్ర మోహన్ మరియు జిల్లా అధికారులకు పాఠశాల హెచ్.ఎం ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను పాఠశాల హెచ్.ఎం ఎన్.చందు, పిడి బాలసుబ్రమణ్యం, పి ఈ టి అంజయ్య మరియు సిబ్బంది అభిందించారు.వారి



కృషి,పట్టుదల,విజయం సాధించగలిగామని వాలీబాల్ కోచ్ జి.వాసు తెలిపారు.

# మార్చి 1న సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారో కార్యక్రమం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి** జి.ఎల్.ఎస్ జేఏసీ ఆధ్వర్యంలో సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారో కార్యక్రమం మార్చి 1, 2026న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బోగ్ బండారో మరియు అన్నదానం నిర్వహించనున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారిని జేఏసీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.
జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సెకండరీ జనరల్ భానోత్ రమేష్ నాయక్, వైస్ చైర్మన్ లావుడియా ప్రసాద్ నాయక్, గుగులోత్ కృష్ణ నాయక్, మలోత్ విగ్నేష్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ,రౌడీ షీటర్-బ్లాక్మెయిలర్-హనీ ట్రాపర్-కనపర్తి రేణుక ను కస్టడీకి తీసుకున్న - తిరువూరు పోలీస్




**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.25**

రౌడీ షీటర్ బ్లాక్ మెయిలర్ హనీ ట్రైపర్ కనపర్తి రేణుకను కేసు విచారణ నిమిత్తం కోర్ట్ అనుమతితో తిరువూరు పోలీస్ విచారణ కొరకు కస్టడీకి తీసుకున్న తిరువూరు పోలీస్ వారు పోలీస్ స్టేషన్ లో విచారణ జరిపి తిరిగి కోర్టులో ప్రొడ్యూస్ చేసి కోర్టు వారు ఆదేశాలతో తిరిగి నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించినట్లు సమాచారం. కస్టడీకి తీసుకున్న తిరువూరు పోలీస్ ఏం విచారణ చేశారు?ఏ కేసుకు సంబంధించి ఈ బ్లాక్ మెయిలర్ను రౌడీ షీటర్ ను,విచారణ చేశారు?మీడియా ముందు తెలపకుండానే గోప్యంగా ఉంచిన పోలీస్ ఈ కేసు కంటే ముందు గత కొద్ది నెలల క్రితం విజయవాడ ఓ గోల్డ్ వ్యాపారిని కూడా బ్లాక్ మెయిల్ తో నకిలీ పోలీస్ అమ్మాయిల వలపు వేరతో నకిలీ పోలీస్ ల ట్రాప్ తో విజయవాడ ఒక గోల్డ్ వ్యాపారిని తిరువూరు పరిసర ప్రాంతాల్లో ట్రాప్ చేసి 20,లక్షలు టార్గెట్ చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు ఆ విషయంలో ఇదే తిరువూరు పోలీసులు ఈ కేసును రహస్యంగా సేదించి ఉంచినట్లు పలు ఆరోపణలు లేక నేడు తిరువూరులో ఏ కేసు విచారణ జరిపారు మీడియం ముందు పోలీస్ అధికారులు తెలపాలని ప్రకటన ద్వారా తిరువూరు పోలీస్ అధికారులను కోరిన సామాజికవేత్త,జర్నలిస్ట్,మెహర్ బాబా

## సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్ ఆక్టోపస్ - 16 రాష్ట్రాల్లో 104 మంది అరెస్టు



The apprehended individuals are linked to 1,055 cyber fraud cases registered across India, involving a total fraud amount of approximately ₹127 crore.

**SEIZURES & RECOVERIES**

The scale of the crackdown is evident from the incriminating material seized:

- Mobile Phones: 204
- SIM Cards: 141
- Bank Passbooks: 152
- Debit/Credit Cards: 234
- Laptops: 26
- Corporate/Firm Stamps: 56
- Cash Seized: ₹36 Lakhs

The entire operation was conducted under the astute supervision of Sri S.M. Vijay Kumar, IPS, Joint Commissioner of Police (Special Branch), and Sri V. Aravind Babu, IPS, DCP (Cybercrimes). The Hyderabad City Police commends the exemplary dedication, tactical precision, and professional competence displayed by officers of the CCPS, Detective Inspectors, and Armed Reserve (AR) personnel in dismantling these networks.

Cybercrime is not merely a financial offence; it is a menace that undermines the socio-economic fabric of society, pushing countless families into financial distress and instability. Recognising the severity of this threat, the Hyderabad City Police has adopted an absolute "Zero Tolerance" policy.

Operation Octopus is an ongoing initiative, and the investigation is progressing to dismantle the higher echelons of these syndicates. A clear and unequivocal message is being sent: anyone found complicit in such crimes—regardless of stature, influence, or role—will not be spared. Every lead will be pursued, and the perpetrators will face the full force of the law. Any individual supporting cybercriminals, including bank officials, mule account holders, will be dealt with strictly in accordance with the law.

The scale of 'Operation Octopus' was unprecedented, covering the vast geographical expanse of the nation. To execute this massive crackdown, 32 Special Teams were constituted, each spearheaded by an Inspector-rank officer. These teams were simultaneously deployed to legitimate hotspots of cybercrime located in Maharashtra, Delhi, Rajasthan, West Bengal, Karnataka, Uttar Pradesh, Gujarat, Haryana, Punjab, Andhra Pradesh, Assam, Madhya Pradesh, Bihar, Uttarakhand, and Odisha.


Their ability to navigate diverse operational challenges in other states, coordinate effectively with local law enforcement, and execute precision raids reflects the highest standards of professional policing and unwavering dedication to duty.

**హైదరాబాద్ :**ఆపరేషన్ ఆక్టోపస్ పేరిట హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఏక కాలంలో 16 రాష్ట్రాల్లో 104 మంది నిందితులను అరెస్టు చేశారు. ఇందులో నిందితులుగా మ్యూల్ ఖాతాదారులు, సరఫరాదారులు, బ్యాంకు అధికారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 152 బ్యాంకు పాస్ పుస్తకాలు, 26 ల్యాప్‌టాప్‌లు, 204 సెల్‌ఫోన్లు, 141 సిమ్‌లు స్వాధీనం చేసుకున్నారు.తీవ్రంగా పరిగణించి ఆపరేషన్?కు రూపకల్పన : ఇటీవల కాలంలో పెట్టుబడుల పేరుతో మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయక ప్రజలను భయపెట్టి వారి కష్టార్జితాన్ని అవలీలగా దోచుకుంటున్న ఘటనలు పెరగడంసైబర్ నేరగాళ్లు ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, వారిని మానసికంగా వేధిస్తూ బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ఆపరేషన్ ఆక్టోపస్ పేరు మీదుగా చర్యలు చేపట్టారు.ఆపరేషన్ ఆక్టోపస్ పేరిట హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఛేదించారు. మొత్తం 16 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించి 104 మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.
10 రోజుల పాటు ఏకకాలంలో దాడులు : అరెస్టైన వారిలో మ్యూల్ అకౌంట్ ఖాతాదారులు, అకౌంట్ సరఫరాదారులు, బ్యాంక్ అధికారులు ఉన్నారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 234 డెబిట్, క్రెడిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. 32 ప్రత్యేక బృందాలు 10 రోజుల పాటు ఏక కాలంలో ఈ దాడులు నిర్వహించారు. మహారాష్ట్ర, దిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లోని సైబర్ నేరాల హాట్‌స్పాట్‌లలో ఈ దాడులు జరిగాయి.దేశవ్యాప్తంగా నమోదైన కేసులతో సంబంధాలు : ఇందులో భాగంగా బాధితుల సొమ్మును మళ్లించడానికి ఉపయోగించిన 151 మ్యూలమహారాష్ట్ర, దిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్, హర్యానా," బ్యాంక్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. నిందితుల్లో 86 మంది మ్యూల్ ఖాతాదారులు, 17 మంది ఖాతా సరఫరాదారులు, నేరగాళ్లతో కుమ్మక్కై నకిలీ ఖాతాలను తెరవడంలో సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన రిలేషన్‌షిప్ మేనేజర్ స్థాయి వంటి వ్యక్తులు అరెస్టైన వారిలో ఉన్నారు.నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధం ఉందని పోలీసులు గుర్తించడం గమనార్హం. ఈ మోసాల్లో మొత్తం రూ.127 కోట్ల మేర బాధితులు నష్టపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆపరేషన్ మొత్తం జాయింట్? పోలీసు కమిషనర్ విజయ్ కుమార్, సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షణలో కొనసాగింది. ఈ ఆపరేషన్ నిర్వహించిన వారిని హైదరాబాద్ నగర పోలీసు కొత్వాల్ వీసీ సజ్జనార్ అభినందించారు.

## ఇంటర్, పదో తరగతి పరీక్షలకు 5 నిమిషాల అదనపు గడువు -- సక్రమ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 24:** రాష్ట్రంలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్ష సమయం ప్రారంభమైన తరువాత కూడా విద్యార్థులకు 5 నిమిషాల పాటు అదనపు గడువు ఇచ్చి పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు.మంగళవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టారుపక్కాగా పరీక్షల నిర్వహణకు ఆదేశాలుఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సి.ఎస్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు జారీ చేశారు:వసతులు: ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్లు, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలి. ఏ విద్యార్థి నేలపై కూర్చోకుండా అందరికీ బెంచీలు ఏర్పాటు చేయాలి.వైద్య సదుపాయం: ప్రతి కేంద్రంలో ఒక ఏఎన్ఎం సిబ్బందితో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలి.నిఘా చర్యలు: సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, పోలీస్--రెవెన్యూ శాఖల సమన్వయంతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికతతో పారదర్శకతవిద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈసారి ఇంటర్ పరీక్షలకు సుమారు 9.42 లక్షల మంది, పదో తరగతి పరీక్షలకు 5.28 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.డిజిటల్ హాల్ టికెట్లు: హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, తొలిసారిగా వాట్సాప్ ద్వారా కూడా పంపిస్తున్నట్లు వెల్లడించారు.సెల్‌ఫోన్లు నిషేధం: చీఫ్ సూపరింటెండెంట్ తప్ప మరెవరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల కోసం కేంద్రాల వద్ద క్లోక్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.క్యూఆర్ కోడ్ విధానం: ప్రశ్నపత్రాల లీకేజీలకు తావులేకుండా ప్రతి ప్రశ్నపత్రానికి ప్రత్యేక క్యూఆర్ కోడ్, సీరియల్ నంబర్ కేటాయించినట్లు పేర్కొన్నారు.మేడ్చల్ జిల్లాలో విస్తృత ఏర్పాట్లువీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్ పరీక్షల కోసం 151 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 1.35 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని వెల్లడించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాల్లో అదనపు బస్సులను నడపనున్నట్లు వివరించారు. సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కూడా పాల్గొన్నారు.

## మేడ్చల్--మల్కాజ్గిరిలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బలోపేతం -- కీలక మండల అధ్యక్షుల నియామకం



**మన మహతి న్యూస్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఫిబ్రవరి 24:** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కమిటీని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నియామకాలు చేపట్టారు. జిల్లా అధ్యక్షులు దీరావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన నేతలుసంఘం విస్తరణలో భాగంగా క్రింది నియామకాలు ప్రకటించారు:కూకట్‌పల్లి మండల అధ్యక్షులు: రాత్లావత్ గోపి నాయక్బాలానగర్ మండల అధ్యక్షులు: రాత్లావత్ వెంకటేష్ ప్రసాద్ నాయక్నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సభా వేదికపై ఘనంగా అభినందనలు తెలిపారు.అతిథుల సమక్షంలో వేడుకఈ కార్యక్రమానికి నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను అభినందిస్తూ, బంజారా సమాజ సంక్షేమం కోసం సంఘం మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. సమాజ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ముఖ్య నేతల హాజరుసంఘం రాష్ట్ర కార్యదర్శి దశరథ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు మారుతి కాలనీ శ్రీనివాస్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు మేఘవత్ బద్రు నాయక్, మూడవత్ భాస్కర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.సమాజ అభ్యున్నతే లక్ష్యం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, బంజారా సమాజ అభ్యున్నతికి, ముఖ్యంగా విద్య మరియు ఉపాధి రంగాల్లో వెనుకబడిన వారికి అండగా నిలవడం సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోపి నాయక్, వెంకటేష్ ప్రసాద్ నాయక్ లు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ, సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.సంఘం బలోపేతంతో బంజారా సమాజానికి మరింత శక్తివంతమైన వేదిక ఏర్పడనుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి :: టిపిటిఎఫ్

**- పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి**

**- సిఆర్టిలను,డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి**

**- ఈనెల 26న ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన**

**మన మహతి న్యూస్ టేకులపల్లి**

గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత సంవత్సరం అక్టోబర్ నెల చివరి వారంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ గారికి ప్రత్యక్ష చర్య నోటీసు ఇచ్చినప్పటికీ,ఈ నెల 15న భద్రాచలంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చినప్పటికీ,గత సంవత్సరం నవంబర్ నెలలో 12 మరియు 13 తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ పోరాటంలో భాగంగా అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ సమస్యలు పరిష్కరించబడకపోవడం లేదా చర్చలు చేయబడకపోవడంతో అనివార్యముగా రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు మెమోరాండం సమర్పించడం జరుగుతుందని, వచ్చేనెల 10న గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరపనున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,జిల్లా కార్యదర్శి గుగులోత్ భాగ్యరావులు ఉపాధ్యాయులకు తెలిపారు. ఇల్లందు టి పి టి ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూక్య వెంకట్రామ్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ! గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో భాషా పండితుల, పిఈటిల పోస్టులను వెంటనే అప్గ్రేడ్ చేసి వారికే పదోన్నతులు ఇవ్వాలని,సిఆర్టిలకు,డైలీ వేజ్ వర్కర్లకు మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని,వారికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.జీవో 317 అలాకేషన్లలో స్థానికత కోల్పోయిన వారికి షరతులతో కూడిన డిప్యూటేషన్లకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలోని ఖాళీలను పరిగణించాలని,అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని,సర్వీస్ పర్సన్లను నియమించాలని,ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ,ఎటిడిఓ, డిటిడిఓ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని,అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యుఓ పోస్టులు మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని,అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 26న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట,మార్చి 10న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని,ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, సిఆర్టిలు,డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం సర్వేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కాయం లక్ష్మీనారాయణ,బానోత్ రాజారత్నం,మండల కార్యదర్శి భూక్య రాములు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించకుండా అక్రమ కేసులు




**కులపల్లి, ఫిబ్రవరి 24:** అభివృద్ధికి సహకరించకుండా తమపై అక్రమ కేసులు పెడుతున్నారని టేకులపల్లి మండలంలోని చంద్రుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ సంతోష వాపోయారు. పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తనను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నారని, తన భర్త బానోత్ కిషన్ పై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపారని సంతోష ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తన బాధను వెళ్లబోసుకున్నారు.చంద్రుతండా పంచాయతీకి చెందిన కొట్టు కిషన్ అనే వ్యక్తి ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో తన భర్తను ఆదివారం తీసుకెళ్ళి సోమవారం సాయంత్రం రిమాండ్ తరలించారని బానోత్ సంతోష చెప్పారు. కొట్టు కిషన్ ఇంట్లోకి తన భర్త వెళ్ళినేను నక్సలైట్ అని గన్ చూపించి డబ్బులు డిమాండ్ చేశాడని అక్రమ కేసు పెట్టారని ఆమె వెల్లడించారు. తన భర్తను అదుపులోకి తీసుకున్న విషయంగానీ, రిమాండ్ తరలిస్తున్నట్లుగానీ పోలీసులు తనకు చెప్పలేదని, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వమన్నా... కోర్టులో చూసుకోండి అని దురుసుగా చెప్పారని సంతోష తెలిపారు. టేకులపల్లి పోలీసులు తనకు సర్పంచ్ అనే గౌరవం కూడా ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు.

మన మహతి న్యూస్

బుధవారం,
ఫిబ్రవరి 25, 2026

manamahatinews.com

# మావోయిస్టు అగ్రనేత గణపతి ఆచూకీ లభ్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే.


పోలీసుల ఎదుట దేవ్ జీ..మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఆసిఫాబాద్ అడవుల్లో..ఇటీవల ఆసిఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. చరిత్రగా మావోయిస్టు పార్టీ..2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# అంబర్‌పేటలో విషాదం - ఆర్థిక సమస్యలతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ఆత్మహత్య





**హైదరాబాద్ :** ఆర్థిక ఇబ్బందులతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటన హైదరాబాద్ అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హైదరాబాద్ అంబర్‌పేట లో ఆర్థిక సమస్యలతో కుమారునితో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేగింది. అంబర్‌పేట బాపునగర్ కాకతీయ వీధిలో నివాసం ఉంటున్న రామ్?రాజ్ (55), మాధవి (50), దంపతులకు కుమారుడు శశాంక్ (24), ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ఇటీవల వివాహం జరిపించారు. రామ్ రాజ్ గతంలో ఓ వ్యాపారం చేసేవాడని స్థానికులు తెలిపారు. అయితే గత కొన్ని రోజులుగా ఆయన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వివరించారు. ఈ క్రమంలో ఈ నెల 23వ తేదీ సోమవారం అర్ధరాత్రి రామ్ రాజ్, తన భార్య మాధవి, కుమారుడు శశాంక్?తో కలిసి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నామని ఓ బాండ్ పేపర్‌పై రాసి శశాంక్ తన స్నేహితుడు కిరణ్ అనే వ్యక్తికి వాట్సాప్‌లో పంపినట్టు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే ఈ విషయాన్ని పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!




**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి : మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్ ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహిం చకుండా వేచి చూద్దామని సీఎం రేవం ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్? ఎన్నికల్లో కాంగ్రెస్? ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్ ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని కార్యక్రమాలపై నివేదిక : రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్ 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు : సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది. కేంద్రం సమాధానానికి ఎదురుచూపు : తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది. మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు : ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, బీఆర్‌ఎస్ 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

# హైదరాబాద్ పోలీసుల మెరుపు దాడి.. 104 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్!



**హైదరాబాద్ :** సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో భాగంగా ఏకంగా 104 మంది సైబర్ నేరగాళ్లను కటకటాల వెనక్కి నెట్టారు. కేవలం మన రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోని 16 రాష్ట్రాల్లో 32 ప్రత్యేక బృందాలు 10 రోజుల పాటు గాలించి ఈ ముఠాను పట్టుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో పోలీసులకు చిక్కిన వారిలో కొందరు బ్యాంక్ అధికారులు కూడా ఉండటం గమనార్హం. ఈ నేరగాళ్ల నెట్‌వర్క్ ఎంత పెద్దదంటే.. వీరిపై దేశవ్యాప్తంగా దాదాపు 1,055 కేసులు నమోదై ఉన్నాయి. ఇప్పటి వరకు వీరు అమాయకుల నుంచి సుమారు 127 కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రజల కష్టార్జితాన్ని మాయమాటలతో, టెక్నాలజీని అడ్డుపెట్టుకుని కొల్లగొట్టడంలో వీరు ఆరితేరిపోయారు. అరెస్టయిన వారి వద్ద నుండి పోలీసులు భారీగా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 36 లక్షల రూపాయల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు ఉన్నాయి. అంతేకాకుండా, నేరాలకు వాడిన 152 బ్యాంక్ పాస్‌బుక్కులు, 234 డెబిట్ కార్డులు మరియు 26 ల్యాప్‌టాప్‌లను కూడా సీజ్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున సైబర్ నేరగాళ్లను ఒకేసారి పట్టుకోవడం పోలీసుల చాకచక్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ రోజుల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు చెప్పడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం వంటివి చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయకండి.



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టును ఉద్దేశించి మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ చేసిన ట్వీట్ ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్‌లో గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం.. అక్కడ ఉన్న ఇళ్లను కూల్చేసి.. స్థానికులను వారి ఇళ్ల నుంచి వెళ్లగొట్టడం సరైన నిర్ణయం కాదని తుషార్ గాంధీ ట్వీట్ చేశారు. మహాత్మా గాంధీ ఆశయాలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఒకవేళ గాంధీజీ బతికి ఉంటే తన పేరు మీద, తన విగ్రహ నిర్మాణం కోసం ఇలాంటివి చేయొద్దని చెప్పేవారని.. అందుకే ఈ గాంధీ విగ్రహ ఏర్పాటును వెంటనే ఆపాలని తుషార్ గాంధీ తెలిపారు. విగ్రహాల ఏర్పాటు కంటే పేద ప్రజల కనీస అవసరాలే తనకు ముఖ్యమని గాంధీజీ నమ్మేవారని ఈ సందర్భంగా తుషార్ గాంధీ పేర్కొన్నారు. అలాంటిది ఆయన విగ్రహాన్ని పెట్టడం విరుద్ధమని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఇండ్లను కూల్చేయడాన్ని ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుషార్ గాంధీ విజ్ఞప్తి చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో.. నది ఒడ్డున గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇళ్లను కూల్చి విగ్రహం కోసం స్థలాన్ని సేకరించడం గాంధేయ విధానం కాదని తుషార్ గాంధీ తెలిపారు. మూసీ సుందరీకరణ పేరుతో లక్షన్నరకు పైగా ఇళ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ నుంచి ప్రారంభమైన మూసీ నదికి దాదాపు 900 మీటర్ల దూరంలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఏకంగా 24 వేల ఎకరాలను సేకరించాలని ప్రణాళికలు వేసింది. రూ.1.5 లక్షల కోట్లతో చేపట్టనున్న మూసీ సుందరీకరణ కోసం 1.5 లక్షలకు పైగా కుటుంబాలను అక్కడి నుంచి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందనే విమర్శలు ఉన్నాయి. అయితే మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా కేవలం 3200 ఎకరాలు మాత్రమే సేకరిస్తామని.. 10 వేల నిర్మాణాలే ప్రభావితం అవుతాయని గతేడాది డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో సర్కార్ పేర్కొంది.

# దారుణం: కన్న బిడ్డను కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపిన తల్లి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి( అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**

రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24 యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు. రైతులను పూర్తిగా ఆగం చేసిన రేవంత్ రెడ్డి. బీఆర్ఎస ప్రభుత్వ హయాంలో వానాకాలం రైతు భరోసా జూన్, జులై నెలల్లో, యాసంగి రైతు భరోసా డబ్బులు డిసెంబర్ నెలలో అందేవని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రైతులను పూర్తిగా ఆగం నీరుగారుస్తున్నారని.. పెట్టుబడికి డబ్బుల్లేక రైతులు పంటలు వేయలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చాక రైతుల బతుకులను పూర్తిగా రోడ్డున పడేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పూర్తిగా రైతు వ్యతిరేకి అని దీని ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు.

# బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఆర్టీసీకి 1085 ఎలక్ట్రిక్ బస్సులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 24::** తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. మహాలక్ష్మి పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు జీరో టికెట్ ద్వారా ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తుంది. అయితే ఈ పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. కొన్ని బస్సుల్లో అయితే కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండటం లేదు. పథకం ప్రారంభానికి ముందు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నిత్యం బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య 25 లక్షల వరకు ఉంటే ప్రస్తుతం 60 లక్షలు దాటినట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇక పాత బస్సులు కొన్నిచోట్ల మట్నరాయిస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ నేపథ్యంలో ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సిద్ధమైంది. తాజాగా.. ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ ఆర్టీసీకి 1085 ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేసేందుకు రెడీ అయింది. ఈ మేరకు ఒలెక్ట్రా సంస్థకు టీజీఎస్ఆర్టీసీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) జారీ చేసింది. పీఎంఈ డ్రైవ్ పథకంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, ఈవీ వాహనాలను ప్రోత్సహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ లేఖను జారీ చేసింది. తెలంగాణ ఆర్టీసీకి ఒలెక్ట్రా 12 మీటర్ల పొడవు ఉన్న లో ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేస్తుంది. ఇందులో ఏసీ, నాన్-ఏసీ రెండు రకాల బస్సులున్నాయి. రాష్ట్రంలోని స్థానిక రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా వీటిని డిజైన్ చేశారు.

# ఖమ్మం జిల్లాలో టీటీడీ శ్రీవారి ఆలయం.. 20 ఎకరాలు కేటాయించిన తెలంగాణ సర్కార్



**ఖమ్మం జిల్లా :** ఆధ్యాత్మిక చరిత్రలో మరో సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలు కాబోతుంది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలలో భద్రాచలం రామయ్య భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రచలాన్ని దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు దర్శించుకొని మట్నక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారు సైతం జిల్లాలో కొలువుదీరనున్నారు. భద్రాచలం రామయ్య పాదముద్రలతో పునీతమైన ఖమ్మం నేల ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంతో మరింత ఆధ్యాత్మికతను సంతరించుకోనుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రజల చిరకాలవాంఛ నెరవేరుస్తూ ఖమ్మం నగర సమీపంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ధంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీవారి ఆలయానికి కేటాయిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణ ఆవశ్యకతను గతంలో జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. స్వయంగా సీఎంను కలిసి జిల్లాలో భక్తుల ఆసక్తిని దృష్టిలో ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు. ఇప్పటికే భద్రాచలం ఆలయంలో ఖమ్మం జిల్లాకు ప్రపంచఖ్యాతి వచ్చిందని.. తిరుమల వెళ్లలేని సామాన్య భక్తుల కోసం శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తుమ్మల విజ్ఞప్తిపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాకే చెందిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి భూకేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఆలయ నిర్మాణానికి ఆమోదముద్ర పడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో అత్యాధునిక వసతులు కల్పించనున్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com